# సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

**సబ్బండ వర్గాల మేనిఫెస్టో అంటున్న ప్రజలు ● సంబురాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టడమే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి అడుగులు వేస్తుంది. సబ్బండ వర్గాల ప్రజలకు సముచిత న్యాయం దక్కే విధంగా, సంక్షేమ ఫలాలు అందించేలా బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మేనిఫెస్టోను ఆదివారం ప్రకటించారు. గత ఎన్నికల్లో ఇవ్వని హామీలను సైతం అమలు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. ప్రధానంగా ఆసర పెన్షన్ రూ.5 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించడంతో పాటు దివ్యాంగుల్లో వెలుగులు నింపేందుకు మరింత చేయూతనివ్వాలని నిర్ణయించారు. దివ్యాంగులకు పింఛను రూ.6వేలకు పెంచడంతో పాటు దివ్యాంగుల పింఛను తొలి ఏడాది రూ.5వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో సహా, ఇక ప్రతి ఏటా రూ.300ల చొప్పున పెంచుతామని ప్రకటించారు.

కంటోన్మెంట్/మారేడ్‌పల్లి/బొల్లారం, అక్టోబర్ 15:



మేనిఫెస్టో ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ బోయిన్‌పల్లి చౌరస్తాలో బాణసంచా కాలుస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## జీవితాంతం రుణపడి ఉంటాం



మా బాధను చూసి ఇంత మొత్తంలో పింఛన్ పెంచుతామని ప్రకటించిన సీఎం కేసీఆర్ సార్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం. ఇంతకుముందు మమ్మల్ని ఏ సర్కారు పట్టించుకోలేదు. కేసీఆర్ సారు వచ్చిన తర్వాతనే మా బతుకులు మారాయి. పెంచిన పింఛన్ మా కుటుంబ అవసరాలకు ఆసరాగా నిలుస్తున్నది. మరో సారి సీఎం కేసీఆరే ముఖ్యమంత్రిగా గెలుస్తాడు. అందరి మంచి కోరుకునే వ్యక్తి సీఎం కేసీఆర్. మళ్లీ సారే వస్తాడు, రావాలి.

– బి. బుచ్చమ్మ, ఆసరా పెన్షన్ లబ్ధిదారురాలు, అన్నానగర్

## ● గింతకంటే ఏం కావాలి



గింతకంటే ఇంకేం కావాలి. మాతోపాటు రాష్ట్రానికి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మాటల్లో చెప్పలేం. మేనిఫెస్టోలో పెట్టిన, పెట్టని పథకాలు ఎన్నో అమలు చేసిండ్రు. గిప్పుడు ఇతర పార్టీలోళ్లు మేము అది చేస్తాం.. ఇది చేస్తాం అటుండ్రు. పార్టీలు కాదు ప్రజలకు మంచి జరుగుతుందా? లేదా? అనేదే ముఖ్యం. నా జీవితంలో ఇంత అభివృద్ధిని ఎప్పుడూ చూడలేదు. మా పింఛన్ పెంచాలని ప్రభుత్వానికి వినతి పత్రం కూడా ఇవ్వలేదు. అడగకముందే రూ.4,016కు పింఛన్ పెంచడం చాలా సంతోషంగా ఉంది. మళ్లీ ఇప్పుడు రూ.6వేలకు పెంచుతామని చెప్పడం మాటల్లో చెప్పలేకపోతున్నాం.

– ప్రమోద్, దివ్యాంగ లబ్ధిదారుడు, తిరుమలగిరి

## సంక్షేమానికి పెద్దపీట



పేద, మధ్య తరగతితో పాటు సంక్షేమానికి పెద్ద పేట వేస్తూ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ఉంది. ముఖ్యంగా పేద గృహిణులకు గ్యాస్ సిలిండర్ రూ.400కే అందించడం చారిత్రాత్మకమైన నిర్ణయం. రైతు బీమా తరహాలో తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రజలకు సైతం కేసీఆర్ బీమా వర్తింపజేసే నిర్ణయం ప్రకటించడం సంతోషంగా ఉంది. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో చూసిన ప్రతిపక్షాలకు గొంతులో పచ్చివెలగకాయ పడ్డట్టు అయింది. నేటి రాజకీయాల్లో ఇచ్చిన మాట ప్రకారం హామీలు పూర్తి చేయగల ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ అని, మరొకసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం. – జి. లాస్యనందిత, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, కంటోన్మెంట్

## పేదలకు భరోసా ఇచ్చిన సీఎం కేసీఆర్



సీఎం కేసీఆర్ సార్‌కు ఎల్లప్పుడు రుణపడి ఉంటాం. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతో మూడో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన లబ్ధిదారులందరికీ రూ. 400 లకే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తానని ప్రకటించడం ఎంతో సంతోషకరంగా ఉంది. ముఖ్యమంత్రి ఈ నిర్ణయంతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగడుతంది. అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తూ...ప్రజలందరికీ ఒక భరోసానిస్తూ బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో ఉంది. సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో తో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజల ముందుకు ఎలా వెళ్లాలో అర్థం కాని పరిస్థితి ఉంది. రానున్న ఎన్నికల్లో మూడో సారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం , ఖాయం. అనిత, మోండా డివిజన్, రెజిమెంటల్‌బజార్, గృహిణి

## రూ.400 లకే గ్యాస్ సిలిండర్



బీఆర్ఎస్ పార్టీ గతంలో మేనిఫెస్టో ఇచ్చిన హామీలు చేయడమే కాకుండా మేనిఫెస్టోలో పెట్టని అనేక కార్యక్రమాలు సీఎం కేసీఆర్ అమలు చేసి చూపించారు. ముఖ్యంగా పేద గృహిణులకు గ్యాస్ సిలిండర్ ధర రూ.400 కే అందిచడం చారిత్రాత్మక నిర్ణయం.దీంతో పాటు సౌభాగ్య లక్ష్మి పథకం 3016రూ.ప్రకటించడం ఎవ్వరూ ఊహించని విధంగా ఉంది.

–శిరీష,ఆదర్శనగర్,బొల్లారం.

## సౌభాగ్య లక్ష్మి పథకం భేష్



బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతో మూడోసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని మేనిఫెస్టోల్లో అంశాలను చేర్చడం జరిగింది. ముఖ్యంగా కేసీఆర్‌బీమా–ప్రతి ఇంటికి ధీమా, ఆసరా పెన్షన్‌లు రూ. 5016 వరకు పెంపు, దివ్యాం గులకు 6 వేలు, సౌభాగ్యలక్ష్మి పథకం కింద పేద మహిళలకు ప్రతి నెల రూ. 3 వేలు భృతి పెంచడం ఎంతో మందికి లబ్ధి చేకూరుతుంది.

కుమారి, మోండా డివిజన్, రైల్‌నిలయం అంబేద్కర్‌నగర్.గృహిణి

## బీఆర్ఎస్ విజయం తథ్యం



మేనిఫెస్టో ప్రకటనతో కార్ఖానాలో బాణసంచా కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, పార్టీ శ్రేణులు

కంటోన్మెంట్, అక్టోబర్ 15: అన్నివర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ అద్భుతమైన ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించారని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత తెలిపారు. మేనిఫెస్టో ప్రకటనతో ఇక గులాబీ పార్టీకి ఏకపక్ష విజయం ఖాయమని తేలిపోయిందన్నారు. ప్రజలందరి ఆశీర్వాదంతో కంటోన్మెంట్ గడ్డపై భారీ మెజార్టీతో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకంతో పాటు దివ్యాంగులు, ఆసరా పెన్షన్ల పెంపు తదితర ప్రజాకర్షక పథకాలు ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సంబురాల్లో బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, సీనియర్ నాయకులు టీఎన్ శ్రీనివాస్, నర్సింహ ముదిరాజ్, పనస సంతోష్, కుమార్ ముదిరాజ్, వినోద్ కుమార్, కిరణ్ కుమార్, పెంట శ్రీహరి, తేజ్ పాల్, దీనానాథ్ యాదవ్, నరహరి, మురళి యాదవ్, భాస్కర్ ముదిరాజ్, మల్లేశ్, సదానంద్ గౌడ్, గౌరీశంకర్, మధు, గజ్జెల గోపాల్, అనిత, భవానీ, స్వర్ణ పాల్గొన్నారు.

## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



సికింద్రాబాద్ గణపతి ఆలయంలో బాలాత్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మవారు

మారేడ్‌పల్లి, అక్టోబర్ 15: సికింద్రాబాద్ గణపతి ఆలయంలో ఆదివారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రారంభమయ్యాయి. ఆలయంలో బాలాత్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ వినోద్, చైర్మన్ ఓదెల సత్యనారాయణ అన్ని ఏర్పాటు చేశారు.

● మోండా డివిజన్ కుమ్మరిగూడలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో కూడా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యా యి. భక్తులు పాల్గొన్ని అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు.



బొల్లారం: కంటోన్మెంట్ ఎనిమిదో వార్డు బొల్లారం తోట ముత్యాలమ్మ దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఆదివారం బాలాత్రిపుర సందరి దేవిగా ముత్యాలమ్మ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.








**చలో సొంతూరు:**పాఠశాలలు, కళాశాలలకు దసరా సెలవులు రావడంతో పట్నం ప్రజలు పల్లె బాట పట్టారు. దానిలో భాగంగా ఆదివారం జూబ్లీ బస్‌స్టేషన్ ఆవరణలో పిల్లాపాపలతో కలిసి పల్లెలకు చేరుకుంటున్నారు ప్రజలు.– మారేడ్‌పల్లి, అక్టోబర్ 15